PRGI - TGTEL/25/A0348

జాతీయ తెలుగు దినపత్రిక

Published by
తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్

సందేశం టైమ్స్

నిజం దాగదు - వార్త ఆగదు

ఆదివారం 25-10-2026 | పేజీలు : 8 | వెల రు : 2/- | సంపుటి : 2 సంచిక :144 | ప్రచురణ: సూర్యాపేట | ఎడిటర్ : శెట్టి వెంకటేష్

పోలీసుల నోటీసులు..

సంతకం చేయను?: నేహా బోరా



దిల్లీ: శాంతియుతంగా నడుచుకుంటానని రూ.10 వేల పూచీకత్తు సమర్పిస్తూ.. ఒప్పందంపై సంతకాలు చేసేందుకు భారత విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షురాలు నేహా బోరా నిరాకరించారు. ఎవరి శాంతిని కాపాడాలని అడుగుతున్నారని పోలీసులను ప్రశ్నించారు. పోలీసుల నోటీసులను సవాల్ చేస్తూ ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను దిల్లీ హైకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో.. ఆమె ఇవాళ సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ (ఎస్ఈఎం) ఎదుట హాజరయ్యారు. శాంతికి భంగం కలిగే అవకాశం ఉందంటూ పోలీసులు చేసిన ఆరోపణలపై సమాధానం ఇవ్వాలని మెజిస్ట్రేట్ ఆమెను కోరారు. అంతేకాకుండా ఆమె కౌన్సిలింగ్‌కు సంబంధించిన పత్రాలను సమర్పించాలని పోలీసులకు సూచించారు.

ఇన్ఫోసిస్ లాభం రూ.7,823 కోట్లు



2026-27లో 20,000 ప్రాంగణ నియామకాలు

మధ్యంతర డివిడెండు రూ.26

ఆదాయ అంచనాల్లో కోత

కృత్రిమ మేధ (ఏఐ) విభాగాదాయం మొత్తం ఆదాయాల్లో 10.5 శాతానికి చేరింది. త్రైమాసికం వారీగా ఇందులో 29% వృద్ధి లభించింది. కంపెనీలు భారీ ఎత్తున ఏఐని అందిపుచ్చుకునే దిశగా అడుగులు వేస్తుండడం ఇందుకు కారణం. ముఖ్యంగా సైబర్ సెక్యూరిటీ అతి పెద్ద అవకాశంగా మారింది.

2లో

స్వామి చిన్మయానంద ఏఐ రూపంతో ప్రధాని మోదీ సంభాషణ

"1993లో నేను కలిసిన వ్యక్తి నేడు ప్రధానిగా దేశానికి సేవలందించడం ఆనందంగా ఉంది.



2లో

దిల్లీలో 'చిన్మయ అమృత్ మహోత్సవ్ గ్లోబల్ సమ్మేళన్'ను ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఏఐ ఆధారిత త్రీడీ హోలోగ్రఫిక్ డిజిటల్ రూపంలో కనిపించిన స్వామి చిన్మయానందతో ప్రధాని సంభాషించారు. మీకు ప్రసాదంగా శ్రీఖండ్ అందించాలని భక్తులకు చెప్పా. దాన్ని తినండి. ఈరోజు ఉపవాసం ఉన్నానని మాత్రం చెప్పకండి" అని స్వామి అనగా మోదీ నవ్వుతూ స్పందించారు. "నా నవరాత్రి ఉపవాసాలు ముగిశాయి. శ్రీఖండ్‌ను తప్పక స్వీకరిస్తాను.

థాంక్యూ విజయ్..: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పోస్ట్

విజయ్‌కి ధనుష్ పోటీ కాదు

పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కు కృతజ్ఞతలు చెప్పారు.

పశ్చిమాసియా ఘర్షణలతో ముడిచమురు ధరలు మండిపోతున్నాయి. దాంతో పెట్రోల్, డీజిల్‌తో పాటు ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరలు కూడా పెరుగుతున్నాయి. దీంతో విమానయాన సంస్థలు పెంచే ధరల భారం ప్రయాణికులపై పడుతోంది. ఈ నేపథ్యంలో విజయ్ ప్రభుత్వం ఏటీఎఫ్‌పై వ్యాట్‌ను గణనీయంగా తగ్గించింది. దీనిపైనే ఆయనకు కేంద్రం అరుదైన ప్రశంస దక్కింది."తమిళనాడు ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందిస్తున్నారు. విమానయాన రంగానికి ఇది మేలు చేసే చర్య. విజయ్ ..



2లో

కన్నెపల్లి నుంచి నీరు ఎత్తిపోయాలని అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు

మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి



వివరాలు 2 లో..

కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ ప్రాజెక్టులను సర్వనాశనం చేశారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

"ఎల్‌నినో వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులకు కారణం బీఆర్ఎస్ ప్రభుత్వమే. రాష్ట్ర ప్రజల కష్టాలకు కారణమైన వారే ప్రస్తుతం అబద్ధాలు చెబుతున్నారు. కేవలం కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారు. బీఆర్ఎస్ పాలనలోనే మేడిగడ్డ బ్యారేజ్ కూలిపోయింది. కేసీఆర్ తీరు వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగింది. 2025 ఏప్రిల్‌లో మేడిగడ్డపై ఎన్‌డీఎస్ఏ తుది నివేదిక ఇచ్చింది. మేడిగడ్డ తరహాలోనే అన్నారం, సుందిళ్లలోనూ పరిస్థితి ఉందని చెప్పింది. ఎన్‌డీఎస్ఏ తుది నివేదిక ప్రకారం మూడు బ్యారేజీలను ఖాళీ చేయాలని నిర్ణయించాం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో నీరు నిలుపవద్దని ఎన్‌డీఎస్ఏ తుది నివేదిక చెప్పింది.

నాలుగు పట్టణ స్థానిక సంస్థల్లో ముగిసిన నామినేషన్ల గడువు

.

అమరావతి: ఏపీలో నాలుగు పట్టణ స్థానిక సంస్థలకు నామినేషన్ల స్వీకరణ గడువు ముగిసింది. రెండు మున్సిపల్ కార్పొరేషన్లు, 2 మున్సిపాలిటీలకు ఇచ్చిన 48 గంటల అదనపు సమయం పూర్తయింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఆయా స్థానాలకు రాష్ట్ర ఎన్నికల సంఘం అదనపు సమయం ఇచ్చిన సంగతి తెలిసిందే. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌లో 18, కడప మున్సిపల్ కార్పొరేషన్‌లో 11 వార్డులకు, రాజంపేట మున్సిపాలిటీలో 11, మైదుకూరు మున్సిపాలిటీలో మొత్తం వార్డుల్లో నామినేషన్లు దాఖలయ్యాయి.



తెలంగాణకు సూపర్ ఎల్ నినో ముప్పు.. డిప్యూటీ సీఎం భట్టి కీలక విజ్ఞప్తి



మిగతాది 2లో

- రాజకీయాలకు అతీతంగా సహకరించాలని భట్టి పిలుపు
- 71 శాతం చెరువుల్లో తగ్గిన నీటిమట్టాలు
- 20,018 మెగావాట్లకు చేరిన విద్యుత్ డిమాండ్
- నీటిని పొదుపుగా వాడాలని ప్రజలకు విజ్ఞప్తి
- రాజకీయ విమర్శలు పక్కనపెట్టి ప్రభుత్వానికి సహకరించాలి
- క్షీణిస్తున్న నీటి వనరులు.. ఏడాదిపాటు సరిపడా ఆహార నిల్వలు

జాతీయ తెలుగు దినపత్రిక
సందేశం టైమ్స్
25-10-2026

సంపాదకీయం

ఓటు హక్కు తొలగింపు చిన్న విషయమా?

ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ కోట్లాది వయోజన భారతీయుల ఓటుహక్కు తొలగింపునకు దారితీసిందా? భారీ స్థాయిలో ఓటుహక్కు రద్దుపై వెల్లువెత్తిన విమర్శలను కొట్టివేస్తూ... చిన్న విషయంపై పెద్ద రభస చేస్తున్నారని అర్థశాస్త్ర విజ్ఞుడు సుర్జిత్ భల్లా విమర్శలు చేస్తున్న దృష్ట్యా పై ప్రశ్నను మరింత నిశితంగా తర్కించవలసిన అవసరమున్నది.ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ప్రారంభం కాకముందు ఉన్న ఓటర్ జాబితాల నుంచి పేర్ల తొలగింపుల పైనే 'సర్' చర్చలన్నీ ప్రధానంగా జరుగుతున్నాయి. సర్ పూర్వపు ఓటర్ జాబితాల నుంచి 13.3 కోట్ల పేర్లను తొలగించడమే భారీ స్థాయి ఓటుహక్కు రద్దునకు రుజువు అని ఈ విమర్శకులు ప్రస్తావిస్తున్నారు. అయితే గత ఓటర్ జాబితాలలో పేర్లు అత్యధికంగా ఉన్నాయని తొలగించిన పేర్లు అన్నీ ఓటర్ నమోదులో లేనివారు, వేరే ప్రాంతాలకు వెళ్లినవారు, మరణించినవారు, ఒకే పేరు రెండుసార్లు ఉన్నవారివేనని సర్ మద్దతుదారులు ప్రతిస్పందిస్తున్నారు. నిజానిజాలు ఏమిటి? భారత ఎన్నికల సంఘం రూపొందించిన సర్ తుది జాబితాలు సరైనవేనని విశ్వసనీయ తనిఖీతో ధ్రువీకరించడం జరగకపోవడంతో వాటిపై గందరగోళం, వివాదాలు నెలకొన్నాయి. అయితే సర్ ఫలితాలను మూల్యాంకనం చేసేందుకు ఒక వివేకవంతమైన పద్ధతి ఉన్నది. సర్ తుది ఓటర్ జాబితాలను ఓటుహక్కుకు అర్హత ఉన్న వయోజన జనాభా అధికారిక అంచనాలతో పోల్చిచూడడం ద్వారా సర్ నిష్పాక్షికతను తెలుసుకోవచ్చు. నిజానికి ఈసీఐ సైతం ఓటర్ జాబితాలను మూల్యాంకనం చేసేందుకు అధికారిక వయోజన జనాభా అంచనాలను ఒక ప్రమాణంగా తీసుకుంటున్నది. కోట్లాది వయోజనుల ఓటుహక్కును రద్దు చేశారన్న ఆరోపణ సమర్థనీయమైనదేనని సర్ తుది ఓటర్ జాబితాలు, వయోజన జనాభా అంచనాల తులనాత్మక పరిశీలన స్పష్టం చేసింది. అంతేకాదు తుది జాబితాలలో పేర్లు లేనివారి సంఖ్యపై ఒక కచ్చితమైన అభిప్రాయానికి రావడానికి కూడా అది తోడ్పడింది.సర్ ప్రక్రియ ప్రథమ, ద్వితీయ దశలు అమలయిన తొమ్మిది రాష్ట్రాలలో తుది జాబితాలలోని మొత్తం ఓటర్ల సంఖ్య ఆ రాష్ట్రాలలోని సమస్త వయోజన జనాభా అంచనాలకు 7 కోట్ల కంటే తక్కువగా ఉన్నది. దాదాపు 12శాతం వయోజనులను తుది జాబితాల నుంచి మినహాయించారు. ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే 2.8 కోట్ల మంది ఓటర్లను తొలగించారు. యూపీలో ఇలా ఓటు హక్కు కోల్పోయినవారు మొత్తం వయోజన జనాభాలో 17శాతానికంటే అధికం. ఈ తొమ్మిది రాష్ట్రాలలో సగటు తొలగింపుల రేటు 12శాతం దేశవ్యాప్తంగా మొత్తం తొలగింపులకు కూడా సూచకమయితే తుది ఓటర్ జాబితాలలో లేనివారు దాదాపు 12 కోట్ల మందిగా ఉంటారు. మూడో దశ సర్ ధోరణులను పరిగణనలోకి తీసుకుంటే వాస్తవ సంఖ్య మరింత అధికంగా ఉండవచ్చు. హిమాచల్‌ప్రదేశ్, జమ్మూ--కశ్మీర్ మినహా మిగతా రాష్ట్రాలు అన్నిటికీ ముసాయిదా సర్ జాబితాలను విడుదల చేశారు. ముసాయిదా జాబితాలలోనే తొలగింపులు సర్ మూడో దశలో మరింత అధికంగా ఉన్నాయి. మొదటి రెండు దశల ముసాయిదా జాబితాలను సరిదిద్దిన విధంగానే మూడో దశ జాబితాలలోనూ మార్పులు చేయడం జరగవచ్చని భావిద్దాం. అయినప్పటికీ అఖిల భారత స్థాయిలో సర్ అనంతర తుది ఓటర్ జాబితాలలో ఉండే పేర్లు ఇంచుమించు 87.8 కోట్లుగా ఉండగలవని రాహుల్ శాస్త్రి అంచనా వేశారు.భారతదేశ ప్రస్తుత వయోజన జనాభా 101.6 కోట్లు. అంటే ఓటు హక్కుకు అర్హులైన దాదాపు 14 కోట్లమంది తుది జాబితాల నుంచి జారిపోయారు. వయోజన జనాభా పరిమాణం, ఓటర్ జాబితాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని సుర్జిత్ భల్లా అంగీకరిస్తూనే, ఈ తేడా ఓటుహక్కు తొలగింపులను సూచించదని వాదిస్తున్నారు. ఓటర్ జాబితాలలోని మొత్తం ఓటర్ల సంఖ్య వయోజన జనాభా సంఖ్యతో సరిసమానంగా ఉండి తీరాలని ఏమీ లేదని ఆయన వాదన. 2024లో ఓటుహక్కుకు అర్హమైన వయసుకు వచ్చిన వారిలో ఎంతోమంది ఓటరుగా నమోదు చేయించుకునేందుకు శ్రద్ధ చూపలేదని, ఇటువంటి అలక్ష్యపరులు ఆ ఏడాది మొత్తం వయోజనులలో 7.5శాతంగా ఉన్నారని భల్లా చెబుతున్నారు. మిగిలిన జనాభాలోనూ ఇటువంటి తక్కువ నమోదును మరో 1శాతం మేరకు కలుపుకుంటే సాధారణంగా వాటిల్లే లోటు 8.5శాతంగా ఉండగలదని ఆయన నిర్ధారిస్తూ, ఈ 8.5శాతం పరిమితి కంటే ఎక్కువ ఉంటేనే, దానిని మితిమీరినదిగా, న్యాయ విరుద్ధమైనదిగా పరిగణించాలనేది సుర్జిత్ భల్లా వాదన.
సుర్జిత్ భల్లాతో మేము విభేదిస్తున్నాం. ఇవీ మా కారణాలు:
మొదటిది-- భారతదేశంలో ఓటర్ గుర్తింపు కార్డు ఒక ముఖ్యమైన డాక్యుమెంటు. ఈ గుర్తింపు కార్డును కలిగి ఉండేందుకు ఇంచుమించు ప్రతి వయోజనుడూ ఆరాటపడుతున్నాడు. ఓటర్ గుర్తింపు కార్డు లేని పక్షంలో ప్రభుత్వ వ్యవస్థల నుంచి అందే వివిధ సేవలను కోల్పోవాల్సి వస్తుంది. ఓటుహక్కుకు అర్హమైన వయసు వచ్చినవారు స్వచ్ఛందంగా ఓటరుగా నమోదు చేయించుకునేందుకు శ్రద్ధ చూపకపోవడమనేది ఒక సాధారణ పరిణామంగా ఈసీఐ సైతం చూడడం లేదు. ఓటర్ల నమోదు అనేది రాజ్యవ్యవస్థ చొరవతో ప్రారంభమయ్యే ప్రక్రియ. దేశ పౌరులు ఓటరుగా నమోదు చేయించుకోకపోవడమనేది ఎన్నికల సంఘం వైఫల్యంగా పరిగణించి తీరాలి. దీనిని సరిదిద్దుకోవచ్చు. వయోజన జనాభా, ఓటర్ల సంఖ్య మధ్య ఉన్న తేడాను అంగీకరించడం సబబు కాదు. ఓటర్ జాబితాల ప్రత్యేక సవరణ ద్వారా ఈ వ్యత్యాసాన్ని తొలగించాలి. నిజానికి గతంలో యువజనులలో ఓటరుగా నమోదైన వారి సంఖ్య 7.5శాతం కంటే తక్కువగా ఉండేది. ఉదాహరణకు 2014లో ఓటరుగా నమోదైన యువజనుల శాతం మొత్తం వయోజన జనాభాలో 5.2 శాతం మాత్రమే.స్వచ్ఛందంగా ఓటరుగా నమోదు చేయించుకోనివారు

ఎన్నికల్లో హింసకు వైసీపీనే కారణం.. రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసే కుట్రలు..!

మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల వేళ పలు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.. అయితే ఆ హింసపై ఆరోపణలు, విమర్శల పర్వం కొనసాగుతూనే ఉంది.. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలు, శాంతిభద్రతలు, రాష్ట్ర అభివృద్ధి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ఎన్నికల అధికారి సైతం రక్షణ కల్పించాలని అడగాల్సిన పరిస్థితి వచ్చిందంటే రాష్ట్రంలో గతంలో ఎలాంటి పరిస్థితులు ఉండేవో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఎన్నికలను అడ్డుకునేందుకు ఒక ప్రణాళిక ప్రకారం కుట్రలు జరుగుతున్నాయని, హింసాత్మక ఘటనలకు పాల్పడుతున్నారని వైఎస్సార్‌సీపీపై ఆరోపణలు చేశారు చంద్రబాబు. 2024 ఎన్నికల్లో ప్రజలు కూటమికి తిరుగులేని విజయాన్ని అందించారని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే బాధ్యతను తమకు అప్పగించారని, 94 శాతం స్ట్రైక్ రేట్‌తో పాటు 57 శాతం ఓటు షేర్‌ను ప్రజలు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రాష్ట్రాన్ని ప్రక్షాళన చేసి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. గతంలో దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ను తిరిగి నిలబెట్టామని చంద్రబాబు అన్నారు. మూడోసారి సీఐఐ సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల్లో కొత్త నమ్మకం ఏర్పడిందని, ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు అన్ని ప్రాంతాల్లోనూ వివిధ రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు.
ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొంటూనే ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు చంద్రబాబు. గత ప్రభుత్వం 96 పథకాలకు సంబంధించిన నిధులను దారి మళ్లించడంతో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. ఆర్థిక సంఘం నిధులు వెనక్కి వెళ్లిపోయే పరిస్థితులు సృష్టించారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోతే ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోయే ప్రమాదం ఉందని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు కూడా కోతకు గురయ్యే అవకాశాలు ఉంటాయని చెప్పారు. కేంద్రం, రాష్ట్రం, స్థానిక స్వపరిపాలన సంస్థలు సమన్వయంతో పనిచేస్తేనే సుపరిపాలన సాధ్యమని, తద్వారా అభివృద్ధి వేగవంతమవుతుందని పేర్కొన్నారు.. ఇలాంటి కీలక సమయంలో ఎన్నికలను అడ్డుకునేందుకు 59 పిటిషన్లు దాఖలు చేశారని చంద్రబాబు ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లపై కూడా పిటిషన్లు వేశారని తెలిపారు. జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో సీట్లు కేటాయించేలా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకున్నామని వివరించారు.
ఎన్నికలను అడ్డుకునే ప్రయత్నాల్లో భాగంగా ఎస్ఐఆర్ ప్రక్రియను, వార్డుల పునర్విభజనను కూడా వివాదాల్లోకి లాగుతున్నారని విమర్శించారు చంద్రబాబు. అన్ని అడ్డంకులను అధిగమించి ఎన్నికలు నిర్వహిస్తుంటే దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియ మొదటి రోజు నుంచే కుట్రపూరిత ధోరణి కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. మరోవైపు.. ఎన్నికలు వచ్చినప్పుడు తాను ఎప్పుడూ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను గౌరవిస్తానని చంద్రబాబు చెప్పారు. గతంలో ఎన్నికల సమయంలో ప్రజల అభిప్రాయాలను సేకరించేవాడినని గుర్తుచేశారు. తాను ఎంతోమంది నాయకులను చూశానని, వైఎస్ రాజశేఖరరెడ్డిని కూడా చూశానని, అయితే ఇలాంటి వ్యక్తిని చూడలేదంటూ జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు చంద్రబాబు.ఒక పద్ధతి ప్రకారం ఎన్నికలు జరగకుండా అడ్డుకునేందుకు హింసాత్మక ఘటనలకు పాల్పడుతున్నారని చంద్రబాబు ఆరోపించారు. అంతర్రాష్ట్ర ముఠాలను తీసుకొచ్చి ఆయుధాలతో దాడులు చేస్తున్నారని విమర్శించారు. టీడీపీ నాయకులపై దాడులు జరిగాయని, తంబళ్లపల్లిలో జనసేన కార్యాలయంపై, ఎర్రగుంటలో బీజేపీ నాయకులపై దాడులు చేశారని పేర్కొన్నారు. గతంలో ఉన్న హింస, అరాచక ధోరణులే మళ్లీ కనిపిస్తున్నాయని అన్నారు.

కన్నెపల్లి నుంచి నీరు ఎత్తిపోయాలని అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు: ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ ప్రాజెక్టులను సర్వనాశనం చేశారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.
"ఎల్‌నినో వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులకు కారణం బీఆర్ఎస్ ప్రభుత్వమే. రాష్ట్ర ప్రజల కష్టాలకు కారణమైన వారే ప్రస్తుతం అబద్ధాలు చెబుతున్నారు. కేవలం కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారు. బీఆర్ఎస్ పాలనలోనే మేడిగడ్డ బ్యారేజ్ కూలిపోయింది. కేసీఆర్ తీరు వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగింది. 2025 ఏప్రిల్‌లో మేడిగడ్డపై ఎన్‌డీఎస్ఏ తుది నివేదిక ఇచ్చింది. మేడిగడ్డ తరహాలోనే అన్నారం, సుందిళ్లలోనూ పరిస్థితి ఉందని చెప్పింది. ఎన్‌డీఎస్ఏ తుది నివేదిక ప్రకారం మూడు బ్యారేజీలను ఖాళీ చేయాలని నిర్ణయించాం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో నీరు నిలుపవద్దని ఎన్‌డీఎస్ఏ తుది నివేదిక చెప్పింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అనేక లోపాలు ఉన్నాయని స్పష్టం చేసింది. మూడు బ్యారేజీల్లోనూ ఫౌండేషన్‌లో లోపాలు ఉన్నాయని చెప్పింది. ఫౌండేషన్ విషయంలో డీపీఆర్‌లో ఒకటి రాశారు.. నిర్మాణంలో మరొకటి చేశారు. బ్యారేజీల నిర్మాణంలో సీకెంట్ పైల్స్ వాడారు. అందువల్లే సమస్యలు తలెత్తాయి. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో గేట్లు మూయవద్దని ఎన్‌డీఎస్ఏ చెప్పింది. బ్యారేజీల గేట్లు మూయకుంటే పంపులు రన్ చేసే అవకాశమే లేదు. కన్నెపల్లి నుంచి నీరు ఎత్తిపోయాలని బీఆర్ఎస్ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. బ్యారేజీ నిర్మాణానికి ఎంత కాంక్రీట్ అవసరమైందో.. అంత కాంక్రీట్ మరమ్మతులకు అవసరం" అని ఉత్తమ్ వివరించారు.

తెలంగాణకు సూపర్ ఎల్ నినో ముప్పు.. డిప్యూటీ సీఎం భట్టి కీలక విజ్ఞప్తి

మొదటిపేజీ తరువాయి

ఖమ్మంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్రంలో తలెత్తిన తీవ్ర వాతావరణ పరిస్థితులు, విద్యుత్ డిమాండ్ , తాగునీటి లభ్యతపై కీలక ప్రకటనలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా వంద దేశాల్లో 'సూపర్ ఎల్ నినో' ప్రభావం తీవ్రంగా ఉందని, దీనివల్ల భవిష్యత్తులో గడ్డు పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. లండన్ వంటి అంతర్జాతీయ నగరాల్లోనూ తాగునీటి వృథాను అరికడుతున్నారని, మహారాష్ట్రలో ఇప్పటికే నీటి వాడకంపై కోటాలు విధించారని గుర్తుచేశారు. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అన్ని ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.
రాజకీయ విమర్శలు పక్కనపెట్టి ప్రభుత్వానికి సహకరించాలి
కష్టకాలంలో కేవలం రాజకీయ లబ్ధి కోసం విమర్శలు చేయడం సరికాదని డిప్యూటీ సీఎం హితవు పలకారు. కరోనా మహమ్మారిని ఎదుర్కొనేందుకు దేశవ్యాప్తంగా ప్రభుత్వాలకు ఏ విధంగానైతే అందరూ సహకరించారో, ప్రస్తుత ఎల్ నినో సంక్షోభాన్ని ఎదుర్కోవడంలోనూ ప్రతిపక్షాలు అదే విధంగా బాధ్యతయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో తాగునీటి సమస్యను అధిగమించడానికి లభించే ప్రతి చుక్క నీటిని కేవలం తాగునీటి అవసరాలకే వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు

ఇన్ఫోసిస్ లాభం రూ.7,823 కోట్లు

మొదటిపేజీ తరువాయి

ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్‌కు ఏఐ ప్రాజెక్టులు కలిసివచ్చాయి. సెప్టెంబరు త్రైమాసికంలో రూ.7,823 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. 2025-26 ఇదే కాల లాభం రూ.7,364 కోట్ల కంటే ఇది 6.2% ఎక్కువ. ఇదే సమయంలో కార్యకలాపాల ఆదాయం రూ.44,490 కోట్ల నుంచి 10.2% వృద్ధితో రూ.49,244 కోట్లకు చేరుకుంది.
భారీ కాంట్రాక్టులు 5.2 బి. డాలర్లకు
జులై-సెప్టెంబరులో భారీ కాంట్రాక్టుల విలువ 5.2 బి. డాలర్ల (సుమారు రూ.49,000 కోట్ల)కు చేరుకుందని, ఇందులో ఏడేళ్ల కాలంలో చేపట్టే 2 బి. డాలర్ల (దాదాపు రూ.19,000 కోట్ల)కు పైగా విలువైన ఒక మెగా ఒప్పందం ఉందని ఇన్ఫోసిస్ సీఓఓ, ఎండీ సలీల్ పరేఖ్ పేర్కొన్నారు. కంపెనీ నిర్వహణ మార్జిన్‌లో పెద్దగా మార్పు లేకుండా 21 శాతంగా కొనసాగింది. 'రెండో త్రైమాసిక పనితీరు ఆధారంగా, మిగతా ఆర్థిక సంవత్సరానికి అంచనాలు సవరిస్తున్నాం. స్థిర కరెన్సీ పద్ధతిలో ఆదాయ వృద్ధి అంచనాను 1.5-3% నుంచి 1-2 శాతానికి తగ్గిస్తున్నాం. నిర్వహణ మార్జిన్ 20-22 శాతంగా కొనసాగొచ్చు' అని పరేఖ్ పేర్కొన్నారు. అమెరికా మార్కెట్లో గిరాకీ పుంజుకోకపోవడం ఆదాయ వృద్ధి అంచనాలు తగ్గించడానికి కారణమని విశ్లేషకులు అంటున్నారు.
పెరిగిన నికర ఉద్యోగాలు
కంపెనీ ఉద్యోగుల సంఖ్య నికరంగా 4,000 పెరిగిందని పరేఖ్ తెలిపారు. 'సమీక్షా త్రైమాసికంలో 8,000 మందిని కళాశాల ప్రాంగణాల నుంచి నియమించుకున్నాం. పూర్తి ఆర్థిక సంవత్సరంలో, 2025-26 స్థాయిలోనే 20,000 మందిని తీసుకోగలం. తొలి ఆరు నెలల్లో ఎక్కువ మందిని తీసుకున్నాం కాబట్టి, మిగతా నెలల్లో లక్ష్యానికి అనుగుణంగా ఎంపికలు జరుపుతాం' అని వివరించారు. 2 బి. డాలర్లకు పైగా మెగా ఒప్పందం కారణంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో 1% మేర ఆదాయ వృద్ధిని అందించగలదని ఆయన అంచనా వేశారు.
'అమెరికా నిబంధనలతో ప్రభావం పడదు'
'అమెరికాలో ఎక్కువమంది స్థానికులనే ఉద్యోగులను నియమించుకున్నాం. అందుకే గ్రీన్‌కార్డ్, ఇతర ఆంక్షల ప్రభావం మాపై లేదన్ని. అక్కడి ఉద్యోగుల్లో స్థానికుల సంఖ్యను మరింత పెంచుతామ'ని పరేఖ్ వివరించారు. భారీ అనిశ్చితుల మధ్య కూడా కంపెనీ 21% నిర్వహణ మార్జిన్ సాధించగలిగిందని సీఎఫ్ఓ జయేశ్ సంఘ్రూజ్కా పేర్కొన్నారు. ఆదాయ అంచనాల తగ్గింపుపై మాట్లాడుతూ 'రెండో అర్ధ భాగంలో వేతన పెంపు ప్రభావం ఉంటుంది. అలాగే ధరల ఒత్తిడి కూడా ప్రభావం చూపొచ్చ'ని పేర్కొన్నారు.

థాంక్యూ విజయ్..: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పోస్ట్

మొదటిపేజీ తరువాయి

పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కు కృతజ్ఞతలు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఇంతకీ విషయం ఏంటంటే..? పశ్చిమాసియా ఘర్షణలతో ముడిచమురు ధరలు మండిపోతున్నాయి. దాంతో పెట్రోల్, డీజిల్‌తో పాటు ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరలు కూడా పెరుగుతున్నాయి. దీంతో విమానయాన సంస్థలు పెంచే ధరల భారం ప్రయాణికులపై పడుతోంది. ఈ నేపథ్యంలో విజయ్ ప్రభుత్వం ఏటీఎఫ్‌పై వ్యాట్‌ను గణనీయంగా తగ్గించింది. దీనిపైనే ఆయనకు కేంద్రం అరుదైన ప్రశంస దక్కింది.

జాతీయ తెలుగు దినపత్రిక
సందేశం టైమ్స్
25-10-2026

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

సంగారెడ్డి, అక్టోబర్ 25 (సందేశం టైమ్స్ ప్రతినిధి):
జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, ప్రమాద మరణాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో రహదారి భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు, వాహనదారులు, పాదచారుల రక్షణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. జీరో ఫటాలిటీ డిస్ట్రిక్ట్ (ఖీణ) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జాతీయ రహదారి-65పై పటాన్‌చెరు నుంచి దిగ్వాల్ కూడలి వరకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, అదనపు కలెక్టర్ పాండుతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రమాదకర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నుంచి జహీరాబాద్ మార్గంలో తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా రహదారి భద్రతా ప్రమాణాలను



మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో అవసరమైన చోట్ల ఎత్తైన విద్యుద్దీపాలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పటాన్‌చెరు బస్టాప్ ప్రాంతంలో పాదచారుల భద్రత కోసం ఫుట్‌ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని, కంది చౌరస్తా వద్ద రహదారి అంచులు స్పష్టంగా కనిపించేలా రోడ్డు మార్కింగ్‌లు, విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పోతిరెడ్డిపల్లి చౌరస్తా వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు, బస్సుల నుంచి దిగే ప్రయాణికులు సురక్షితంగా రహదారిని దాటేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు అవసరమైన ప్రాంతాల్లో రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్లు, వేగాన్ని గుర్తించే పరికరాలను ఏర్పాటు చేయాలని, ప్రమాదకర మలుపులు, ఇరుకైన రహదారుల వద్ద ముందస్తు హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అధిక వేగంతో వాహనాలు నడిపే వారిపై నిఘా పెంచి, రహదారి నిబంధనల అమలును కట్టుదిట్టం చేయాలని సూచించారు. ప్రమాద రహిత జిల్లాగా సంగారెడ్డిని తీర్చిదిద్దేందుకు పోలీసు, రవాణా, జాతీయ రహదారులు, రహదారులు--భవనాలు, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్, ఎస్పీ స్పష్టం చేశారు. రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు తక్షణ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించిన లోపాలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి, చేపట్టిన చర్యలపై సమగ్ర నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి, రహదారులు--భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజినీరు శ్రీనివాస్, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు రవీందర్, జిల్లా రవాణా అధికారి వాసు, ఏఎంవీఐ గౌతమ్, సంగారెడ్డి, పటాన్‌చెరు పోలీసు అధికారులు, జాతీయ రహదారుల ఇంజినీరింగ్ అధికారులు, ఇతర సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

పటాన్‌చెరులో గ్రాండ్ నవాబ్ బావర్చి హోటల్ ప్రారంభం



పటాన్‌చెరు, అక్టోబర్ 25 (సందేశం టైమ్స్ ప్రతినిధి):
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో శుక్రవారం రాత్రి గ్రాండ్ నవాబ్ బావర్చి హోటల్‌ను యజమాని అబ్దుల్ రజా మొహమ్మద్ యూసుఫ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, టీపీయూఎస్ మండల అధ్యక్షుడు మొహమ్మద్ అబు అలీ, రామచంద్రపురం 111వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పుష్ప నాజెస్, అబ్బాస్ అలీతో పాటు పలువురు ప్రముఖులు, స్థానిక ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా హోటల్ యజమాని అతిథులకు స్వాగతం పలికారు. హోటల్ ప్రారంభంతో స్థానిక ఆహార ప్రియులకు మరిన్ని సేవలు అందుబాటులోకి రానున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు, స్థానికులు హోటల్ యజమానికి శుభాకాంక్షలు తెలిపారు.

భూ రీసర్వే పనులను వేగవంతం చేయాలి





- మొదటి దశలో ఎంపిక చేసిన 70 రెవెన్యూ గ్రామాలపై ప్రత్యేక దృష్టి
- జిల్లా కలెక్టర్లకు సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్ ఆదేశాలు

మెదక్, అక్టోబర్ 25 (సందేశం టైమ్స్ ప్రతినిధి): భూ రీసర్వే మొదటి దశ పనులను వేగవంతం చేసి, ప్రతి జిల్లాలో ఎంపిక చేసిన 70 రెవెన్యూ గ్రామాల్లో సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన సిబ్బంది, సాంకేతిక పరికరాలను సమకూర్చుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ, గ్రామాల వారీగా రీసర్వే పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. సర్వే పనుల్లో వెనుకబడిన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి, అదనపు బృందాలను ఏర్పాటు చేయాలని, సిబ్బందికి అవసరమైన శిక్షణతో పాటు సాంకేతిక మార్గదర్శకత్వం అందించాలని ఆదేశించారు. భూ సరిహద్దు వివాదాలు, భూ రికార్డుల్లో వ్యత్యాసాలు, సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. భూయజమానులకు రీసర్వే ప్రక్రియపై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన యంత్ర పరికరాలు, సాంకేతిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. సేకరించిన భూ వివరాలను సంబంధిత రికార్డులతో సరిపోల్చి, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పారదర్శకంగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు ప్రతిరోజూ రీసర్వే పురోగతిని సమీక్షిస్తూ, మిగిలిన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి అంబాదాస్ రాజేశ్వర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న నేరడిగుంట వాసి బేగరి కావేరి


ఆందోల్, అక్టోబర్ 25 (సందేశం టైమ్స్ ప్రతినిధి):
సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం నేరడిగుంట గ్రామానికి చెందిన బేగరి ఉదయభాను భార్య బేగరి కావేరి



హైదరాబాద్‌లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే సమాజ సేవలో తనదైన గుర్తింపు తెచ్చుకున్న కావేరి, స్వయం సహాయక సంఘాల ద్వారా మరో 25 కుటుంబాలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేశారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందేలా ప్రోత్సహిస్తూ ఆయా కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సహకరించారు. వివిధ రంగాల్లో ఆమె అందించిన సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేయడంతో పాటు, ఆమె వివరాలను ప్రత్యేక బుక్‌లెట్‌లో ప్రచురించడం విశేషం. ఈ సందర్భంగా కావేరి మాట్లాడుతూ ఎన్ని ఆస్తులు, సంపదలు ఉన్నా సమాజానికి ఉపయోగపడే సేవలు చేయనప్పుడు జీవితానికి సార్థకత ఉండదని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో గుర్తింపు పొంది తన స్వగ్రామమైన నేరడిగుంటకు పేరు తీసుకురావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి సాధించేలా కావేరి చేస్తున్న కృషిని పలువురు అభినందించారు. ఆమె మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు పొందాలని నేరడిగుంట గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

కోతుల భయంతో పరుగులు.. కిందపడి బాలుడి మృతి

సూర్యాపేట జిల్లా, అక్టోబర్ 25 (సందేశం టైమ్స్ జిల్లా కోఆర్డినేటర్ సోమయ్య కంభంపాటి):
దసరా సెలవుల్లో సరదాగా గడిపేందుకు అమ్మమ్మ ఇంటికి వచ్చిన 12 ఏళ్ల బాలుడు కోతుల బెడద కారణంగా ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం వల్లాపురం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. వల్లాపురం గ్రామానికి చెందిన మొక్క వీరబాబు దంపతులు హైదరాబాద్‌లో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు సంతానం కాగా, కుమారుడు మొక్క నిశాంత్ గౌడ్ (12) దసరా సెలవుల సందర్భంగా అమ్మమ్మ ఇంటికి వచ్చాడు. శుక్రవారం అమ్మమ్మ ఇంటి నుంచి అదే గ్రామంలోని తమ సొంత ఇంటికి వెళ్తున్న సమయంలో కోతులు అతడిని వెంబడించడంతో భయాందోళనకు గురైన బాలుడు వాటి నుంచి తప్పించుకునేందుకు పరుగులు తీశాడు. ఈ క్రమంలో అదుపుతప్పి కిందపడటంతో అతడి కుడికాలి బొటనవేలుకు గాయమైంది. బాలుడు కిందపడటాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా, అతడిని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు సమాచారం. తీవ్ర భయాందోళనకు గురవడం వల్ల గుండె ఆగిపోయి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ, బాలుడి మృతికి కచ్చితమైన కారణం తెలియాల్సి ఉంది. కూలి పనుల నిమిత్తం హైదరాబాద్‌లో నివసిస్తున్న తల్లిదండ్రులు దసరా సెలవులకు వచ్చిన తమ కుమారుడు ఇలా అకాల మరణం చెందడంతో కన్నీరుమున్నీరవుతున్నారు. ఆడుతూ పాడుతూ గడపాల్సిన వయసులో బాలుడు మృతి చెందడంతో వల్లాపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని,



మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు ఎస్సై తేజస్విని తెలిపారు. గ్రామాల్లో కోతుల బెడదను నియంత్రించేందుకు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో టీ-ఫైబర్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలి

- సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్, అక్టోబర్ 25 (సందేశం టైమ్స్ ప్రతినిధి):
మెదక్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో టీ-ఫైబర్ ఇంటర్నెట్ సేవలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో ఈ అంశంపై నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడుతూ, ఐటీ శాఖ ఆదేశాల మేరకు ప్రైవేట్ ఇంటర్నెట్ సేవల స్థానంలో టీ-ఫైబర్‌ను వినియోగించాలని సూచించారు. కార్యాలయాల ఇంటర్నెట్ అవసరాలు, వినియోగం, సామర్థ్యంపై అంచనా రూపొందించి, దానికి అనుగుణంగా సేవలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీఎఫ్‌వో జోజి, ఈడీఎం సందీప్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
సందేశం టైమ్స్
25-10-2026

పోసానిపేటలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి కమిటీ ఏర్పాటు

- గ్రామస్తులందరూ సహకరించాలని పిలుపు

అందోల్ -పోసానిపేట సందేశం టైమ్స్ ఉమ్మడి మెదక్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ వి వెంకటేశం అక్టోబర్ 25



అందోల్ మండలం పోసానిపేట గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణంలి కోసం గ్రామంలో సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, యువజన నాయకుల సమక్షంలో గుడి నిర్మాణం కోసం కమిటీని ఏర్పాటు చేసి, సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గుడి నిర్మాణం కేవలం కమిటీ మెంబర్లతోనే కాకుండా, గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించాలని, అందరి సహకారంతో గుడి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేద్దామని పిలుపునిచ్చారు.ఎల్లమ్మ తల్లి దేవాలయం నిర్మాణం పూర్తయితే గ్రామంలో భక్తి భావం పెరగడంతో పాటు, గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. విరాళాలు, శ్రమదానం రూపంలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందించాలని కోరారు.త్వరలోనే ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభిస్తామని కమిటీ సభ్యులు తెలిపరు

పోసానిపేటలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

అందోల్-పోసానిపేట, సందేశం టైమ్స్ ఉమ్మడి మెదక్ జిల్లా కోఆర్డినేటర్ , అక్టోబర్ 25



అందోల్ మండలం పోసానిపేట గ్రామంలో అందోల్ పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు. కో-ఆపరేటివ్ బ్యాంక్ సీఈఓ భరత్ కుమార్, ఇన్‌చార్జి సీహెచ్. ప్రకాష్ చేతుల మీదుగా కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు
పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈఓ భరత్ కుమార్ మాట్లాడుతూ ఏ గ్రేడ్ వడ్లకు క్వింటాకు రూ. 2,461 మద్దతు ధరతో పాటు సన్న రకం వడ్లకు రూ. 500 బోనస్ కలిపి మొత్తం రూ. 2,961 చెల్లించనున్నట్లు తెలిపారు. సాధారణ బీ గ్రేడ్ వడ్లకు క్వింటాకు రూ. 2,285 మద్దతు ధర అందించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దళారుల ప్రమేయం లేకుండా రైతులు నేరుగా కొనుగోలు కేంద్రంలోనే తమ ధాన్యాన్ని విక్రయించుకోవచ్చని తెలిపారు. రైతులు వడ్లను బాగా ఆరబెట్టి, తేమ శాతం లేకుండా శుభ్రం చేసి కేంద్రానికి తీసుకురావాలని ఇన్‌చార్జి ప్రకాష్ సూచించారు.తేదీ, వారపు రోజును సరిచేయండి వార్తను సింగిల్ పేరాగ్రాఫ్‌గా చేయండి రైతుల సూచనలను స్పష్టంగా రాయండి

కక్కిరేణి చంద్రశేఖర్ జన్మదినం సందర్భంగా అన్నదానం

సూర్యాపేట, అక్టోబర్ 25 (సందేశం టైమ్స్ జిల్లా కోఆర్డినేటర్ సోమయ్య కంభంపాటి):



ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర మహాసభ ఈసీ సభ్యులు, సుధా బ్యాంకు వైస్ చైర్మన్, లయన్స్ ఐ హాస్పిటల్ వైస్ చైర్మన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సూర్యాపేట టౌన్ ఉపాధ్యక్షులు, సామాజిక సేవా తత్పరులు కక్కిరేణి చంద్రశేఖర్ జన్మదినం సందర్భంగా సూర్యాపేట కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ కింద టీమ్ ఎంఎన్ఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మొరిశెట్టి లక్ష్మాది ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సూర్యాపేట పట్టణంలో అందరితో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండే కక్కిరేణి చంద్రశేఖర్ జన్మదిన వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని టీమ్ ఎంఎన్ఎల్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం గొప్ప సేవా కార్యక్రమమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వం, సేవాభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ శ్రీనివాస్, గుణగంటి సతీష్, జూలకంటి నాగరాజు, యామ సంతోష్, శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు.

కోదాడ ఆత్మీయ జర్నలిస్టుల సమ్మేళనానికి ఉమ్మడి మెదక్ జిల్లా జర్నలిస్టుల బృందం

- జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం, హక్కుల పరిరక్షణే లక్ష్యం

సంగారెడ్డి జిల్లా, అక్టోబర్ 25(సందేశం టైమ్స్ ప్రతినిధి):

తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోదాడలో నిర్వహించనున్న ఆత్మీయ జర్నలిస్టుల సమ్మేళనానికి ఉమ్మడి మెదక్ జిల్లా జర్నలిస్టుల బృందం ఉత్సాహంగా బయలుదేరింది. జర్నలిస్టుల మధ్య స్నేహభావాన్ని పెంపొందించడం, పరస్పర సహకారాన్ని బలోపేతం చేయడం, వృత్తిపరమైన అనుభవాలను పంచుకోవడం ఈ సమ్మేళనం ప్రధాన ఉద్దేశమని సభ్యులు తెలిపారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి



చేస్తున్నారని పేర్కొన్నారు. నిత్యం వార్తల సేకరణలో బిజీగా ఉండే జర్నలిస్టులు ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాల ద్వారా ఒకచోట చేరి తమ అనుభవాలను పంచుకోవడంతో పాటు ఐక్యతను మరింత బలోపేతం చేసుకోవచ్చని అభిప్రాయపడ్డారు.జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా సభ్యులు పిలుపునిచ్చారు. జర్నలిస్టుల మధ్య పరస్పర గౌరవం, సహకారం, ఐక్యత ఉన్నప్పుడే వృత్తి మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. కోదాడలో నిర్వహించే ఆత్మీయ జర్నలిస్టుల సమ్మేళనం జర్నలిస్టుల్లో నూతన ఉత్సాహాన్ని నింపడంతో పాటు పరస్పర సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.“కలం మన ఆయుధం.. ప్రజా సమస్యలే మన లక్ష్యం.. జర్నలిస్టుల ఐక్యతే మన బలం” అనే నినాదంతో జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, వృత్తి గౌరవం పెంపొందించేందుకు సమష్టిగా కృషి చేద్దామని సభ్యులు పిలుపునిచ్చారు. తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు జర్నలిస్టుల మధ్య ఐక్యతను పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు.

పోలీసు అమరవీరుల త్యాగాలను చాటిచెప్పిన పోలీసు కళాబృందం

సూర్యాపేట, అక్టోబర్ 25 (సందేశం టైమ్స్ జిల్లా కోఆర్డినేటర్ సోమయ్య కంభంపాటి):

పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద జిల్లా పోలీసు కళాబృందం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఆటపాటలు, వివిధ కళారూపాల ద్వారా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రజలకు, విద్యార్థులకు వివరించారు. దేశ రక్షణతో పాటు ప్రజల ధన, మాన, ప్రాణ, ఆస్తుల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని కళాబృందం సభ్యులు తెలిపారు. అసాంఘిక శక్తులతో పోరాడుతూ ప్రజల రక్షణ కోసం పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి పౌరుడు గుర్తించి, వారి సేవలను గౌరవించాలని సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించారు. పోలీసు అమరవీరుల సంస్మరణార్థం సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. తలసేమియా బాధితులతో పాటు రోడ్డు ప్రమాదాల్లో గాయపడి అత్యవసరంగా రక్తం అవసరమైన వారికి సకాలంలో రక్తాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. యువత, స్వచ్ఛంద రక్తదాతలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా అవగాహన ర్యాలీలు, కొవ్వొత్తుల ర్యాలీలు, స్మారక ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు, విద్యార్థులు, యువత పాల్గొని పోలీసు అమరవీరులకు నివాళులర్పించాలని కోరారు. అమరవీరుల సంస్మరణార్థం నిర్వహించే వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలని



సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన, నేరాల నివారణలో పౌరుల భాగస్వామ్యం, ప్రజల బాధ్యతలు తదితర అంశాలపై వ్యాసాలు రాయాలని తెలిపారు. సమాజంలో భద్రతపై అవగాహన పెంపొందించుకోవడం, నేరాల నివారణలో ప్రజలు భాగస్వాములు కావడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ కార్యక్రమాల ద్వారా సందేశాన్ని అందించారు.

వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి.. రైతుల పంట నిల్వకు భరోసా

సూర్యాపేట, అక్టోబర్ 25 (సందేశం టైమ్స్ జిల్లా కోఆర్డినేటర్ సోమయ్య కంభంపాటి):

రైతులు పండించిన ధాన్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను సురక్షితంగా నిల్వ చేసుకునేందుకు ప్రజా ప్రభుత్వం గోదాముల నిర్మాణం చేపడుతూ రైతులకు అండగా నిలుస్తోందని నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా ఆత్మకూరు (ఎస్) మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో రూ. 7 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణానికి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆత్మకూరు మండల రైతులకు ప్రయోజనం చేకూర్చేలా భారీ సామర్థ్యంతో గోదాం నిర్మాణం



చేపట్టడం సంతోషకరమన్నారు. పంటలు పండించిన అనంతరం వాటిని నిల్వ చేసేందుకు సరైన వసతులు లేక రైతులు ధాన్యాన్ని రహదారులపై ఆరబెట్టాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతుల ఇబ్బందులను తొలగించి, వ్యవసాయ ఉత్పత్తులను సురక్షితంగా నిల్వ చేసుకునేందుకు అవసరమైన సదుపాయాలను ప్రభుత్వం విస్తరిస్తోందని పేర్కొన్నారు. గిడ్డంగుల సంస్థ అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేసి ఆరు నెలల్లో నిర్మాణాన్ని పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, జిల్లా నాయకులు మొరిశెట్టి లక్ష్మాది, ఎఫ్‌సీఐ ఎండీ లక్ష్మి, ఎస్ఈ శ్రీనివాస్, డీఈ రోహిణి, కాంట్రాక్టర్ వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు రామచంద్రారెడ్డి, కోతి గోపాల్ రెడ్డి, ధరావత్ వీరన్న నాయక్, దండి రమేష్, అబ్దుల్ రహీం, పచ్చిపాల వెంకన్న, తంగేళ్ల కరుణాకర్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, గుణగంటి సతీష్, పురుషోత్తం, సర్పంచ్ పాటి కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరులో గ్రాండ్ నవాబ్ బావర్చి హోటల్ ఘన ప్రారంభం

పటాన్‌చెరు, అక్టోబర్ 25 (సందేశం టైమ్స్ ప్రతినిధి):



సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలో శుక్రవారం రాత్రి గ్రాండ్ నవాబ్ బావర్చి హోటల్‌ను ఘనంగా ప్రారంభించారు. హోటల్ యజమాని అబ్దుల్ రజా మొహమ్మద్ యూసుఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, టీపీయూఎస్ మండల అధ్యక్షుడు మొహమ్మద్ అబు అలీ, రామచంద్రపురం 111వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పుష్ప నాజెస్, అబ్బాస్ అలీ, షేక్ ఖుతుబుద్దీన్‌తో పాటు పలువురు ప్రముఖులు, స్థానిక ప్రజలు, శ్రేయోభిలాషులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హోటల్ యజమాని అబ్దుల్ రజా మొహమ్మద్ యూసుఫ్ అతిథులకు సాదర స్వాగతం పలికారు. అనంతరం అతిథులు హోటల్‌ను సందర్శించి యజమానికి శుభాకాంక్షలు తెలియజేశారు. పటాన్‌చెరు ప్రాంతం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడంలో ఇలాంటి రెస్టారెంట్లు కీలక పాత్ర పోషిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. హోటల్ ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడ సందడి నెలకొంది. కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు, స్థానికులు యజమాని అబ్దుల్ రజా మొహమ్మద్ యూసుఫ్ వ్యాపారంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు మిత్రులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొని గ్రాండ్ నవాబ్ బావర్చి హోటల్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

జాతీయ తెలుగు దినపత్రిక
సందేశం టైమ్స్
25-10-2026

గ్రామీణ అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత

చింతకాని, అక్టోబర్ 25 (సందేశం టైమ్స్ ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి శెట్టి సురేష్):
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శనివారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డితో కలిసి పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, పూర్తయిన పనులను ప్రారంభించారు. పొద్దుటూరు గ్రామంలో రూ. 3.5 కోట్లతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు, తిమ్మినేనిపాలెం గ్రామంలో రూ. 8.25 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి, రామకృష్ణాపురం నుంచి కొత్తగూడెం మీదుగా దేవరపల్లి హైవేను కలిపేలా రూ. 3 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. రామకృష్ణాపురం నుంచి పెద్దగోపతి రోడ్డు వరకు రూ. 50 కోట్లతో చేపట్టనున్న రహదారి విస్తరణ, బలోపేతం పనులకు, కొదుమూరు గ్రామంలో వెంకటపాలెం నుంచి చింతకాని రోడ్డు వరకు రూ. 60 కోట్లతో నాలుగు వరుసల రహదారిగా విస్తరించి బలోపేతం చేసే పనులకు శంకుస్థాపన చేశారు. తిమ్మినేనిపాలెం ఎస్సీ కాలనీలో రూ. 62 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను,





గాంధీనగర్ ఎస్సీ కాలనీలో రూ. 46 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, విద్యుత్, తాగునీటి సదుపాయాలను మెరుగుపరుస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రహదారుల నిర్మాణం, విస్తరణతో గ్రామాల మధ్య రాకపోకలు సులభతరమవుతాయని, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. నూతన సబ్‌స్టేషన్ల నిర్మాణంతో పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా వ్యవస్థ మెరుగుపడుతుందని, గ్రామీణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన పంపిణీ వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నామని భరోసా ఇచ్చారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, సంబంధిత అధికారులు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజా సంక్షేమం, గ్రామీణాభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనుల ప్రయోజనాలను ప్రజలకు త్వరితగతిన అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, కొదుమూరు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ వేముల సతీష్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, సంబంధిత జిల్లా అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చిన్నమండవలో భూ రీ-సర్వే ప్రారంభం

- రైతులు రీ-సర్వేను సద్వినియోగం చేసుకోవాలి: ఆర్ఐ ఏకవీర

చిన్నమండవ, అక్టోబర్ 25 (సందేశం టైమ్స్ చింతకాని ప్రతినిధి):
ఖమ్మం జిల్లా చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో భూ రీ-సర్వే ప్రక్రియను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఏకవీర గ్రామ సర్పంచ్ పర్చ రామచంద్రరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ఐ ఏకవీర మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న భూ రీ-సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్వేలో భాగంగా ముందుగా భూముల సరిహద్దులను గుర్తించి, సర్వేకు సంబంధించిన వివరాలను రైతులకు ముందుగానే తెలియజేస్తామని తెలిపారు. సర్వే నిర్వహించే సమయంలో రైతులు తమ భూముల వద్ద తప్పనిసరిగా హాజరై రెవెన్యూ సిబ్బందికి సహకరించాలని కోరారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి తప్పులు దొర్లకుండా గ్రామస్థులు, రైతులు సమన్వయంతో సహకరించాలని సూచించారు. రీ-సర్వే పూర్తయిన అనంతరం నిబంధనల ప్రకారం అర్హులైన రైతులకు నూతన పట్టాదారు పాస్‌బుక్కులు మంజూరు చేస్తామని వెల్లడించారు. సీతంపేట--చిన్నమండవ గ్రామాల పొలిమేరల్లోని సర్వే నంబర్ 80 వద్ద భూముల సరిహద్దుల సర్వేను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్చ రామచంద్రరావు, ఉపసర్పంచ్ తంగిరాల మాధవి, వార్డు సభ్యులు గుండ్ల భద్రమ్మ, కాశీమల సరిత, గ్రామ రెవెన్యూ అధికారి షేక్ లాల్ జాన్ పాషా, రెవెన్యూ సర్వేయర్ నవీన్, లైసెన్స్‌డ్ సర్వేయర్లు, గ్రామస్థులు మరీదు లక్ష్మీనారాయణ, రైతులు బండి శీను, బండి కోటయ్య, కాశీమాల వేణు తదితరులు పాల్గొన్నారు. భూ రీ-సర్వే ద్వారా భూముల సరిహద్దులపై స్పష్టత రావడంతో పాటు భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.



కూరగాయల సాగుతో అధిక లాభాలు పొందాలి

- ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలి: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట, అక్టోబర్ 25 (సందేశం టైమ్స్ జిల్లా కోఆర్డినేటర్ సోమయ్య కంభంపాటి):
ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి ఎదురయ్యే పరిస్థితుల్లో రైతులు ఆరుతడి పంటలైన కూరగాయలను సాగు చేసి అధిక లాభాలు పొందాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. ప్రభుత్వం ఉద్యాన పంటల సాగుకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకొని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. నూతనకల్ మండలం లింగంపల్లి గ్రామంలో రెండు ఎకరాల్లో వంగ, మునగ తోటలు సాగు చేస్తున్న రైతు బోయపల్లి సరోజ వ్యవసాయ క్షేత్రాన్ని కలెక్టర్ సందర్శించి పంటల సాగు విధానాన్ని పరిశీలించారు. వంగ, మునగ సాగులో పెట్టుబడులు, దిగుబడులు, లాభనష్టాల వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించిన బిందు సేద్యం పరికరాల పనితీరు, పంటలకు ఎరువులను అందిస్తున్న విధానం గురించి ఆరా తీశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కూరగాయల సాగు చేపడుతున్న రైతును అభినందించారు. అనంతరం అలుగునూరు శివారులో సాదు రామకృష్ణారెడ్డి 14 ఎకరాల్లో సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటను సందర్శించి సాగు విధానాన్ని పరిశీలించారు. నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



డీఆర్‌డీఓ పీడీ సన్యాసయ్య, జిల్లా ఉద్యాన శాఖ అధికారి తీగల నాగయ్య, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి, తుంగతుర్తి డివిజన్ ఉద్యాన అధికారి వి. ప్రమిత, మండల వ్యవసాయ అధికారి దివ్య, విస్తరణ అధికారులు ముత్యం రాజు, సుధాకర్‌రెడ్డి, రాము, ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ భద్రాచలం, భవిష్య, తహసీల్దార్ హామీన్ సింగ్, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

డీటీఎఫ్‌కు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో సభ్యత్వం

- హర్షం వ్యక్తం చేసిన డీటీఎఫ్ నాయకులు..

సూర్యాపేట, అక్టోబర్ 25 (సందేశం టైమ్స్ జిల్లా కోఆర్డినేటర్ సోమయ్య కంభంపాటి):
డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్)కు సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో సభ్యత్వం లభించడంతో సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో నాయకులు సమావేశం నిర్వహించి మిఠాయిలు పంచుకుంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రేపాక లింగయ్య, జిల్లా అధ్యక్షుడు షేక్ ఉమర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి బిక్షం మాట్లాడుతూ, లౌకిక, ప్రజాస్వామిక, సామ్యవాద సైద్ధాంతిక పునాదులతో పనిచేస్తున్న డీటీఎఫ్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఆర్టీ నంబర్ 1487, తేదీ 13-10-2026 ద్వారా సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో సభ్యత్వం కల్పించిందని తెలిపారు. ఈ గుర్తింపు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గం, విద్యాశాఖ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో సభ్యత్వం లభించడం వల్ల ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు మరింత అవకాశం కలుగుతుందని, ఉపాధ్యాయుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడంతో పాటు డీటీఎఫ్ సంఘ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసేందుకు దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బి. దేవేందర్, ఏ. రాంసింగ్, జిల్లా కార్యదర్శులు ఆర్. నాగయ్య, ఫజల్ ఆబ్ ఖాన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మన్నూరు నాగన్న, నకిరేకంటి వెంకన్న, సుజాత, బి. క్రాంతికుమార్, సీనియర్ సభ్యులు కె. యోగానంద్, చర్లపల్లి వెంకటయ్య, డి. ప్రేమ్ కుమార్, ఇరుగు యాదగిరి, దామల్ల వెంకన్న, ఎన్. పరమేష్, వై. చంద్రశేఖర్ రెడ్డి, ఎస్. విజయ్, జలగం అబ్రహం, వీరమల్ల సైదులు, పి. నరసింహాచారి, కొరివి మధు, మెంతబోయిన సైదులు, ఏ. సుధీర్, వై. వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌నినో సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు మేడికుందలో ఇంకుడు గుంతల నిర్మాణానికి శ్రీకారం

వట్టపల్లి, అక్టోబర్ 25 (సందేశం టైమ్స్ ప్రతినిధి):
సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం మేడికుంద గ్రామంలో ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో ఎదురయ్యే నీటి ఎద్దడిని అధిగమించేందుకు వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణానికి మండల అభివృద్ధి అధికారి తరుణ్ సాయి శ్రీకారం చుట్టారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో తరుణ్ సాయి, సర్పంచ్ నలచెరు చంద్రకళ, పంచాయతీ కార్యదర్శి చరణ్ రాజ్ ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల ప్రాధాన్యతపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతల్లో మార్పులు, ఎల్‌నినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితులు మారి భవిష్యత్తులో సాగునీరు, తాగునీటి కొరత



ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. నీటి సంక్షోభాన్ని ఎదుర్కోవాలంటే ప్రతి ఇంటి వద్ద వ్యక్తిగత ఇంకుడు గుంతలు, వ్యవసాయ క్షేత్రాల్లో ఫామ్ పాండ్స్, గ్రామంలో సామాజిక ఇంకుడు గుంతలు నిర్మించాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడం ద్వారా నీటి లభ్యతను మెరుగుపరచవచ్చని వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే గ్రామ ప్రజలందరూ భాగస్వాములు కావాలని, వార్డు సభ్యులు ప్రత్యేక బాధ్యత తీసుకొని సమష్టిగా కృషి చేయాలని సూచించారు. మేడికుంద గ్రామాన్ని నీటి సంరక్షణలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీడీవో తరుణ్ సాయి కొబ్బరికాయ కొట్టి ఇంకుడు గుంత నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, ఫీల్డ్ అసిస్టెంట్ సంగమేశ్వర్, టెక్నికల్ అసిస్టెంట్ మాధవరెడ్డి, వార్డు సభ్యులు పోచయ్య, విష్ణు, ప్రభు, పాపయ్య, డీలర్ బేతయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అటవీ సంరక్షణకు కఠిన చర్యలు

- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్, అక్టోబర్ 25 (సందేశం టైమ్స్ ప్రతినిధి):
జిల్లాలో అటవీ విస్తీర్ణం పెంపుతో పాటు అటవీ భూముల ఆక్రమణలు, అక్రమ కలప రవాణా, వన్యప్రాణుల వేటను అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. అటవీ భూముల సరిహద్దులను జియో ట్యాగింగ్ ద్వారా పర్యవేక్షించాలని, అటవీ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేస్తూ సంయుక్తంగా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా విస్తృతంగా మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. అటవీ సరిహద్దు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అటవీ సంరక్షణలో వారిని భాగస్వాములను చేయాలని తెలిపారు. అటవీ చట్టాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అటవీ శాఖ అధికారి జోజి హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి అంబాదాస్ రాజేశ్వర్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ, డీఎస్పీ ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
సందేశం టైమ్స్
నిజం చదవండి - వార్త తరవండి

బిచ్కుందలో వృద్ధురాలి ఇంట్లో చోరీ..

-ముగ్గురు నిందితుల అరెస్ట్

-సీసీ కెమెరాలు, స్థానిక సమాచారం ఆధారంగా కేసు ఛేదింపు.. రూ.12 వేల నగదు స్వాధీనం

సందేశం టైమ్స్:

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలో ఓ వృద్ధురాలి ఇంట్లో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి చోరీకి ఉపయోగించిన ఇనుప రాడ్‌తో పాటు రూ.12 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించిన బిచ్కుంద పోలీసులను జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ అభినందించారు.చోరీ జరిగిందిలా..బిచ్కుంద గ్రామానికి చెందిన సుంకరి సాయవ్వ ఈ నెల 14న బంధువుల ఇంట్లో జరిగిన కార్యక్రమానికి వెళ్లారు. ఆమె ఇల్లు ఖాళీగా ఉండటాన్ని గమనించిన నిందితులు చోరీకి పథకం వేశారు. ఈ నెల 18వ తేదీ అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో ఇంటి తలుపులు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. పెట్టెలో దాచిన రూ.15 వేల నగదును అపహరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు బిచ్కుంద పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు బాన్సువాడ డీఎస్పీ పర్యవేక్షణలో బిచ్కుంద సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఎస్‌హెచ్‌ఓ జి. రాజు ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల పరిశీలనతో పాటు స్థానిక సమాచారం ఆధారంగా నిందితుల ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు.ఈ క్రమంలో అక్టోబర్ 23న సాయంత్రం బిచ్కుంద పోలీసులు రాజూళ్ల చౌరస్తా, పరమేశ్వర థియేటర్ సమీపంలో గస్తీ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో వారు చోరీకి పాల్పడినట్లు వెల్లడైందని పోలీసులు తెలిపారు.అరెస్టయిన నిందితులు వీరే..దాసరి తిరుపతి (33) -- తండ్రి నర్సింలు, నివాసం బాన్సువాడ. ఇతనిపై గతంలో బాన్సువాడ పోలీస్ స్టేషన్ పరిధిలో 10 దొంగతనం కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.చౌహాన్ అర్జున్ (29) -- తండ్రి రామారావు, నివాసం బిచ్కుంద. ఇతనిపై గతంలో బిచ్కుంద పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు కేసులు ఉన్నట్లు వెల్లడించారు.చౌహాన్ సురేష్



(34) -- తండ్రి సకారామ్, నివాసం బిచ్కుంద.నిందితులు మద్యానికి అలవాటుపడి డబ్బుల కోసం చోరీకి పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైందని పోలీసులు పేర్కొన్నారు. వారి వద్ద నుంచి చోరీకి ఉపయోగించిన ఇనుప రాడ్‌తో పాటు అపహరించిన నగదులో మిగిలిన రూ.12 వేల నగదును పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు.పోలీసులను అభినందించిన ఎస్పీ చోరీ కేసును ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన బిచ్కుంద సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఎస్‌హెచ్‌ఓ జి. రాజు, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ అభినందించారు. నేరాల నియంత్రణకు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలని పోలీసు అధికారులకు సూచించారు.

1

సిరికొండలో మండల ప్రజా పరిషత్ సమీక్ష సమావేశం..

-ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి

సందేశం టైమ్స్:



నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ శాఖల పనితీరు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.ముఖ్యంగా విద్యుత్ సరఫరా, వైద్య సేవలు, గ్రామీణ తాగునీటి సమస్యలు, ఎల్‌నినో ప్రభావం, గ్రామ పంచాయతీల ఆదాయాలు, రెవెన్యూ తదితర అంశాలపై సమీక్ష చేపట్టారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గ్రామాల సర్పంచులు సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజలకు అవసరమైన సేవలు సక్రమంగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో పేర్కొన్నారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి

- యాసంగిలో వరి సాగుకు దూరంగా ఉండాలి..

- మండల స్థాయి సమీక్ష సమావేశంలో ప్రత్యేక అధికారి దేవకుమార్ సూచన

సందేశం టైమ్స్:

ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రాబోయే రోజుల్లో తాగునీరు, సాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి దేవకుమార్ సూచించారు. యాసంగి సీజన్‌లో వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు స్పష్టం చేశారు.శనివారం నిజాంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో ముజాహిదీ అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశానికి దేవకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో భూగర్భ జలాలు తగ్గిపోయాయని పేర్కొన్నారు. బోరుబావుల నుంచి లభించే నీరు పంటల సాగుకు సరిపోని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు.ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు యాసంగిలో వరి పంట సాగును తగ్గించి, తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు. ఆరుతడి పంటలు సాగు చేస్తే కొనుగోలు ఎలా ఉంటుందోననే అపోహలను రైతులు వీడాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకొని పంటల ఎంపిక చేసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.గ్రామాల అభివృద్ధిపై సర్పంచులు ప్రత్యేక దృష్టి సారించాలని దేవకుమార్ సూచించారు. ఉపాధి హామీ పథకం కింద ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్స్, బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు చేపట్టి వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. త్వరలోనే మండలంలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.సమావేశానికి పలుశాఖల అధికారుల గైర్హాజరు మండల స్థాయి సమీక్ష సమావేశానికి కొన్ని శాఖల అధికారులు గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. ఆర్టీసీ, అటవీ, ఐసీడీఎస్, ఎక్సైజ్, పోలీస్



తదితర శాఖలకు చెందిన అధికారులు సమావేశానికి హాజరుకాకపోవడంతో ఆయా శాఖలకు సంబంధించిన సమస్యలను ప్రస్తావించే అవకాశం లేకుండా పోయింది. సమావేశానికి హాజరుకాని శాఖల అధికారులకు నోటీసులు జారీ చేయాలని మండల ప్రత్యేక అధికారి దేవకుమార్ ఇన్‌చార్జి ఎంపీడీవో ముజాహిదీకి సూచించారు.ఈ సమావేశంలో మండల తహసీల్దార్ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, మిషన్ భగీరథ ఏఈ భిక్షపతి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు భాను ప్రకాష్ రెడ్డి, బొమ్మెన మల్లేశం, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

2

తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానానికి రూ.9.36 లక్షల హుండీ ఆదాయం..

సందేశం టైమ్స్:



బీర్కూర్ లోని తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానానికి భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ.9,36,350 ఆదాయం సమకూరినట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. 2026 ఆగస్టు 1 నుంచి అక్టోబర్ 24 వరకు హుండీలో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా ఈ ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు.హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పోచారం శంభు రెడ్డి, దేవాదాయ శాఖ ఆలయ పర్యవేక్షకులు సత్యనారాయణ, నాగేశ్వరరావు, బీర్కూర్ తండా సర్పంచ్ శ్రీ దేవిసింగ్, హన్మంత్ రావు, నర్సరాజు, శరత్ బాబు, వాసు, హరిబాబు, విట్టల్, ఆలయ అర్చకులు నందు పంతులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించి, వచ్చిన ఆదాయాన్ని నమోదు చేశారు. తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంపై భక్తులు చూపుతున్న విశ్వాసం, భక్తిభావానికి హుండీ ఆదాయం నిదర్శనంగా నిలుస్తోందని ఆలయ వర్గాలు పేర్కొన్నాయి.

ప్రతి రైతు వ్యవసాయ క్షేత్ర చెరువు నిర్మించుకోవాలి..

-నీటి సంరక్షణతో పాటు రైతులకు ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలి

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

సందేశం టైమ్స్:

ప్రతి రైతు తన వ్యవసాయ భూమిలో వ్యవసాయ క్షేత్ర చెరువు నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు పంటలకు అవసరమైన సాగునీటిని అందుబాటులో ఉంచుకోవచ్చని తెలిపారు.భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామంలో.వి.బి.-జి.రామ్.జి.పథకం కింద చేపట్టిన వ్యక్తిగత వ్యవసాయ క్షేత్ర చెరువు నిర్మాణ పనులను శనివారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు నిర్మాణ పనుల పురోగతిని, పరిమాణం, లోతు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి వ్యవసాయ క్షేత్ర చెరువుల నిర్మాణంతో వర్షపు నీటిని నిల్వ చేసుకుని భూగర్భ జలాలను పెంచుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. నీటి లభ్యత మెరుగుపడటంతో పాటు పంటల దిగుబడిని పెంచుకునేందుకు ఈ చెరువులు ఉపయోగపడతాయని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన రైతు సింగిని భిక్షపతి తనకున్న రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో క్షేత్ర చెరువు నిర్మాణం చేపట్టడాన్ని కలెక్టర్ అభినందించారు. గ్రామంలోని ఇతర రైతులు కూడా ఇదే విధంగా ముందుకు రావాలని సూచించారు. గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు రైతులకు అవగాహన కల్పించి, క్షేత్ర చెరువుల నిర్మాణానికి ప్రోత్సహించాలని ఆదేశించారు.కూలీల వేతనాలపై ఆరా చెరువు నిర్మాణ పనుల్లో పాల్గొంటున్న కూలీలతో కలెక్టర్ మాట్లాడారు. పనులు ప్రారంభించిన తేదీ, కల్పించిన పని దినాలు, పనుల పురోగతి, కూలీల వేతనాల చెల్లింపుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.వి.బి.-జి. రామ్.జి. పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించడంతో పాటు నీటి



సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరులను అభివృద్ధి చేసే పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ దామోదర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, ఎంపీడీఓ సవిత రెడ్డి, ఏడీఏ అపర్ణ, గ్రామ సర్పంచ్ సాయాగౌడ్, సహకార సంఘం చైర్మన్ రాజాగౌడ్, మండల అధికారులు, ఉపసర్పంచ్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

6

భూ అక్రమాలపై ముగ్గురు రెవెన్యూ అధికారులపై కలెక్టర్ కొరడా, ముగ్గురు సస్పెన్షన్

- హుజూర్‌నగర్ రెవెన్యూ శాఖలో భూముల లావాదేవీల్లో తీవ్ర అవకతవకలు

- ఎన్ ఎస్ పి కాల్వ భూముల రికార్డుల పరిశీలనలో తీవ్ర లోపాలు ఉన్నాయన్న ఆరోపణలు

సందేశం టైమ్స్:



రికార్డులు సక్రమంగా పరిశీలించకుండానే తప్పుడు ధృవీకరణ నివేదిక సమర్పించారనే అభియోగాలు ఎమ్మార్వో కవిత, ఆర్ ఐ కాశీం షరీఫ్, జీపీఓ ఎస్ కే . జానీ పాషా లను సస్పెండ్ చేసిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.హుజూర్‌నగర్ (మం) సర్వే నంబర్లు 458, 281లో భూముల లావాదేవీలపై ప్రాథమిక విచారణ ఆర్డీవో నివేదిక ఆధారంగా ముగ్గురు అధికారులపై చర్యలు తీసుకున్న జిల్లా యంత్రాంగం

జాతీయ తెలుగు దినపత్రిక
సందేశం టైమ్స్
నిజం చదవండి - వార్త తరగండి
25-10-2026

కామారెడ్డిలో డీటీఆర్ఏ సిబ్బందికి సీటీఈవీ వెబ్ పోర్టల్ శిక్షణ..

-వైద్య సేవలు, రికార్డుల నిర్వహణపై అవగాహన

సందేశం టైమ్స్:



కామారెడ్డి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ (సి.ఈ.ఏ.-2010) వెబ్ పోర్టల్ అమలు, నిర్వహణపై ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ (డి.ఆర్.ఏ.) సిబ్బంది, సంబంధిత విభాగాల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ సునీల్ రాజ్, డాక్టర్ అనిల్ తదితరులు కీలక వనరుల వ్యక్తులుగా వ్యవహరించారు. కామారెడ్డి జిల్లాతో పాటు రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు చెందిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందికి వెబ్ పోర్టల్ వినియోగం, నిర్వహణపై అవగాహన కల్పించారు.క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్-2010 ప్రకారం ఆసుపత్రులు, వైద్య సంస్థలు, ఆసుపత్రుల రికార్డులు, రిజిస్ట్రేషన్ వివరాలను డిజిటల్ విధానంలో నిర్వహించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. వెబ్ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు, వైద్య సంస్థల వివరాలను సమర్థవంతంగా నిర్వహించవచ్చని పేర్కొన్నారు.ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ప్రైవేట్, ప్రభుత్వ వైద్య సంస్థల వివరాలను పోర్టల్‌లో సమగ్రంగా నమోదు చేయాలని, సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా కామారెడ్డి, సిద్దిపేట, రాజన్న సిరిసిల్లతో పాటు మెదక్ జిల్లాలకు చెందిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందికి అవసరమైన సాంకేతిక అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, డీటీఆర్ఏ సిబ్బంది, సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ నెల 26న మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు





సంగారెడ్డి, అక్టోబర్ 25(సందేశం టైమ్స్ ప్రతినిధి):

సంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ నెల 26వ తేదీ ఉదయం 10:30 గంటలకు మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

-14వ వార్డు కౌన్సిలర్ రాంశెట్టి హర్షిత

సందేశం టైమ్స్:

కామారెడ్డి పట్టణంలో పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా కృషి చేస్తున్నాయని 14వ వార్డు కౌన్సిలర్ రాంశెట్టి హర్షిత అన్నారు. ప్రపంచ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకొని అక్టోబర్ 24న కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పోలియో రహిత ప్రపంచం కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కౌన్సిలర్ హర్షిత మాట్లాడుతూ.. ఒకప్పుడు ప్రపంచవ్యాప్తంగా చిన్నారుల భవిష్యత్తును ప్రభావితం చేసిన పోలియో మహమ్మారిని నిర్మూలించేందుకు దశాబ్దాలుగా ప్రపంచ దేశాలు కృషి చేస్తున్నాయని తెలిపారు.భారతదేశం పోలియోను విజయవంతంగా అరికట్టినప్పటికీ, భవిష్యత్తులో ఈ వ్యాధి మళ్లీ వ్యాప్తి చెందకుండా ప్రజల్లో నిరంతర అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పోలియో వ్యాధికి నిర్దిష్ట చికిత్స లేనందున టీకాల ద్వారా ముందస్తుగా నివారించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. చిన్నారులకు ఐదేళ్లలోపు ప్రతి జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో రెండు చుక్కల పోలియో మందు వేయించాలని సూచించారు. అవసరమైన టీకాలను కూడా వైద్యుల సూచనల మేరకు వేయించడం ద్వారా పిల్లలను పోలియో నుంచి రక్షించవచ్చని తెలిపారు.పిల్లల ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రులు, అంగన్వాడీ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు కీలక పాత్ర పోషించాలని ఆమె కోరారు. పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి అవగాహన కార్యక్రమాల్లో



భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రోటరీ క్లబ్ అధ్యక్షుడు సబ్బనీ కృష్ణహరి, ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి సంతోష్ కుమార్, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, రోటరీ క్లబ్ ప్రతినిధులు బొమ్మెర రాజయ్య, శివరాత్రి సిద్దిరాములు, ఆర్. భూపతి తదితరులు పాల్గొన్నారు.
3

కామారెడ్డి జిల్లా చరిత్రలో తొలిసారిగా 435 యూనిట్ల రక్త సేకరణ..

-తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడేందుకు ముందుకొచ్చిన జిల్లా పోలీసు శాఖ

-ఎస్పీ రాజేష్ చంద్రకు తలసేమియా సికిల్ సెల్ పురస్కారం అందజేత

సందేశం టైమ్స్:



కామారెడ్డి జిల్లా కేంద్రంలో పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో జిల్లా చరిత్రలో తొలిసారిగా 435 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. తలసేమియా బాధిత చిన్నారులతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు రక్తం అందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.
ఈ సందర్భంగా ఇంతటి బృహత్తర కార్యక్రమానికి సహకరించిన జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్రకు తలసేమియా సికిల్ సెల్ పురస్కారాన్ని అందజేసినట్లు ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్‌క్రాస్ జిల్లా సమన్వయ సభ్యుడు డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహం అధ్యక్షుడు ఎండీ జమీల్ అహ్మద్ తెలిపారు.డాక్టర్ బాలు మాట్లాడుతూ.. 2007 నుంచి కామారెడ్డి జిల్లాలో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు జిల్లా కేంద్రంలో ఒకే శిబిరంలో 435 యూనిట్ల రక్తాన్ని సేకరించడం ఇదే తొలిసారని పేర్కొన్నారు. ఎస్పీ రాజేష్ చంద్ర సహకారం, జిల్లా పోలీసు శాఖ అధికారుల సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు.రక్తం అందుబాటులో లేక తలసేమియా బాధిత చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అత్యవసర సమయాల్లో రక్తం లభించకపోవడం వారి ప్రాణాలకే ముప్పుగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించడం ద్వారా చిన్నారుల ప్రాణాలను కాపాడటంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది, రక్తదాతలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్మెట్లను అందజేసిన దాతలకు కూడా ధన్యవాదాలు తెలియజేశారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సహకారంతో రక్తదాతలకు పండ్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.రక్తదానం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదాన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు తాగునీటి గండం లేకుండా అపర భగీరథ ప్రయత్నం

- గోదావరిలో ఒక టీఎంసీ నీటిని నిల్వ చేసేలా దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాల ఏర్పాటు

- నీటి నిల్వ పనుల ఆవశ్యకతను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన మంత్రి తుమ్మల

- తక్షణమే పనులు చేపట్టాలని సీఎం ఆదేశాలు.. దీపావళి నాటికి పనులు పూర్తి చేసేలా చర్యలు

సందేశం టైమ్స్:

భద్రాద్రి కొత్తగూడెం: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గోదావరి నదిలో నీటిని నిల్వ చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని దుమ్ముగూడెం ఆనకట్టపై సుమారు ఒక మీటరు ఎత్తున ఇసుక బస్తాలను ఏర్పాటు చేసి నీటిని నిల్వ చేసే పనులు చేపట్టారు.గోదావరిలో నీటి నిల్వను పెంచడం ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద ఇసుక బస్తాల ఏర్పాటు ద్వారా సుమారు ఒక టీఎంసీ నీటిని నిల్వ చేయాలనే లక్ష్యంతో పనులు చేపడుతున్నారు.ఈ నీటి నిల్వ పనుల ఆవశ్యకతను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సీఎం తక్షణమే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇరిగేషన్ శాఖ సీఈ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద పనులు కొనసాగుతున్నాయి. పనుల పురోగతిపై మంత్రి తుమ్మల ఎప్పటికప్పుడు అధికారులను అడిగి వివరాలు



తెలుసుకుంటున్నారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి నీటి నిల్వకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచిస్తున్నారు.దీపావళి నాటికి పనులు పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాగునీటి అవసరాలకు భరోసా కల్పించడం, గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకోవడం లక్ష్యంగా నీటి నిల్వ పనులు చేపడుతున్నారు.

గడువులో గా బియ్యం సరఫరా పూర్తి చేయాలి..

- రైస్ మిల్లర్లకు పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ఆదేశాలు

సందేశం టైమ్స్:

ప్రభుత్వానికి అందించాల్సిన బియ్యం నిల్వలను నిర్దేశిత గడువులోగా సరఫరా చేయాలని పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ జి.వి. శ్యాం ప్రసాద్ లాల్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. బియ్యం సరఫరాలో ఎలాంటి జాప్యం జరగకుండా, నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.శనివారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ జి.వి. శ్యాం ప్రసాద్ లాల్ అధ్యక్షతన రైస్ మిల్లర్లతో బియ్యం సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి అందించాల్సిన బియ్యం నిల్వలు, సరఫరా ప్రక్రియలో జరుగుతున్న పురోగతిని సమీక్షించారు.బియ్యం సరఫరాలో నిర్లక్ష్యం వహించకుండా, నిర్ణీత లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని మిల్లర్లకు సూచించారు. సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు సమన్వయంతో పనిచేసి బియ్యం సరఫరా ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజలకు బియ్యం పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, డీఎం శ్రీకాంత్, రైస్ మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.



సందేశం టైమ్స్
జాతీయ తెలుగు దినపత్రిక
25-10-2026

పోక్సో నేరాలు మరియు ఇతర చట్టాల గురించి అవగాహన కార్యక్రమం



సందేశం టైమ్స్:

దమ్మపేట హైస్కూల్లో మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ మరియు జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఆధ్వర్యంలో ఫోక్సో నేరాలు మరియు ఇతర చట్టాలు పిల్లలు ఎలా ప్రొటెక్ట్ చేసుకోవాలి అన్న అంశాలపై సెమినార్ కండక్ట్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట దమ్మపేట పోలీసు వారు మరియు దమ్మపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జడ్జ్ మేడం బి భవాని మరియు దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు గొంది మురళీమోహన్ జనరల్ సెక్రెటరీ లక్కినేని నరేంద్రబాబు ఉపాధ్యక్షులు ముప్పిడి శ్యామ్ సుధాకర్ గొల్ల భవాని కృష్ణ యాదవ్ తామ బాలరాజు మహిళ న్యాయవాది కాలం సంధ్యారాణి మరియు కోర్టు సిబ్బంది లీగల్ సర్వీస్ అథారిటీ సిబ్బంది రాజ్ కుమార్. తదితర న్యాయవాదులు అవగాహన మరియు పట్టణంలో ర్యాలీ ప్రదర్శన చేయడం జరిగినది అశ్వరావుపేట దమ్మపేట పోలీస్ సిబ్బంది కోర్టు కానిస్టేబుల్స్ మరియు పాఠశాల హెచ్ఎం ఎంఈఓ మరియు అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొని పిల్లలను ఉద్దేశించి ఫోక్సో చట్టంపై అవగాహన మరియు ప్రస్తుతం జరుగుతున్నటువంటి అనేక అంశాలపై వారికి చక్కనైన విషయాలు తెలియపరచి సమాజంలో ధైర్యంగా ఎలా ఉండాలి మరియు కఠినమైన పరిస్థితిని ఎలా ఎదుర్కొనాలి మరియు అసభ్యంగా ప్రవర్తించిన వారిపై ఎలా కంప్లైంట్ ఇవ్వాలి మరియు చట్టంలో ఎవరైనా ఇబ్బంది పడితే వారు హెల్ప్ లైన్లు ఉపయోగించుకొని కంప్లీట్ చేయాలని పిల్లల్ని వేధించే వారు ఎవరైనా ఉంటే ఆ విషయాన్ని పిల్లలు దాచి పెట్టకుండా సంబంధిత పెద్దలకు లేదా పోలీస్ వారికి తెలియజేయాలని గౌరవ జడ్జి పాఠశాల పిల్లలకు తెలియజేసినారు

ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల పోరాటానికి టీడీపీ అండ న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం

- ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి టీడీపీ నాయకులు



సందేశం టైమ్స్:

హనుమకొండ కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్ష చేపట్టిన ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మొక్కిరాల జనార్దన్‌రావు, పరకాల నియోజకవర్గ బాధ్యులు కందుకూరి నరేష్ ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు.ప్రజలకు నిరంతరం వైద్య సేవలందిస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని మొక్కిరాల జనార్దన్‌రావు డిమాండ్ చేశారు.ఉద్యోగుల హక్కుల సాధనకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కందుకూరి నరేష్ స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 78 క్యాడర్లలో పనిచేస్తున్న 17 వేల మందికి పైగా ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని టీడీపీ నాయకులు కోరారు.ఎలాంటి షరతులు లేకుండా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.పెండింగ్ జీతాలు, బిల్లులు వెంటనే చెల్లించి, ప్రతి నెలా ఐదో తేదీలోపు వేతనాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.వార్షిక ఇంక్రిమెంట్లు, బదిలీ సౌకర్యాలు, ప్రసూతి సెలవులు, పదవీ విరమణ ప్రయోజనాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరపాక ప్రభాకర్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హనుమకొండ సాంబయ్యతో పాటు పలువురు పార్టీ నాయకులు దీక్షకు మద్దతు తెలిపారు.ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సర్పంచులకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమం విజయవంతం

సందేశం టైమ్స్:

హైదరాబాద్: డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎం సి ఆర్ హెచ్ ఆర్ డి ఇన్స్టిట్యూట్), భారత ప్రభుత్వ డి ఎ ఆర్ పి జి , తెలంగాణ ఎస్ ఐ ఆర్ డి – పి ఆర్ సంయుక్త ఆధ్వర్యంలో “సమాచార హక్కు మరియు గ్రామ సభ సామర్థ్యం పెంపుదలపై సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్” ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికైన మహిళా ప్రతినిధులకు ఈ డబ్ల్యూ ఆర్ ఎస్) తేది: 22.10.2026 నుండి 24.10.2026 వరకులి మూడు రోజుల శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ శిక్షణకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి
– అశ్వారావుపేట మండలం, నారాయణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ – మడకం కుమారి
– దమ్మపేట మండలం, దమ్మపేట సర్పంచ్ – పగడాల రామా దేవి
– జూలూరుపాడు మండలం, సైరా తండా సర్పంచ్ – బానోతు సుమలత పాల్గొని సర్టిఫికెట్లు అందుకున్నారు.

వరుసగా మూడు రోజుల కార్యక్రమ వివరాలు:

మొదటి రోజు (22.10.2026):



ఉదయం నమోదు, ప్రారంభోత్సవం, పాల్గొనేవారి పరిచయం – డా. ఎం.సి.ఆర్, హెచ్.ఆర్.డి బృందం.తర్వాత సమాచార హక్కు చట్టం – పారదర్శక గ్రామ పంచాయతీ, గ్రామ సభ – బోధకులు సిహెచ్. సీతారాములు .మధ్యాహ్నం పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు ప్రయాణం (జర్నీ ఫ్రొం పంచాయతీ టు పార్లమెంట్) – పాలన ఉ రాజకీయ సాధికారతలో మహిళా నాయకత్వం, మహిళా సర్పంచుల పరివర్తనాత్మక పాత్ర, రాజ్యాంగ సవరణ చట్టాలు (73వ, 74వ) – బోధకులు శ్రీనివాస్ మాధవ్
తర్వాత గ్రామీణాభివృద్ధి పథకాలు, సమస్యలు – చర్చ.

రెండో రోజు (23.10.2026):

ఉదయం మహిళా రాజకీయ సాధికారత, అస్తిత్వం, దృక్పథం, వైఖరులు – బోధకులు కె. సుజాత తర్వాత ఒక్కసారి ఉపయోగించే ప్లాస్టిక్ (ఎస్ యూ పి) నిర్మూలన, మెరుగైన వ్యర్థాల నిర్వహణ – బోధకులు సిహెచ్. సీతారాములు. మధ్యాహ్నం సర్పంచ్ – నాయకత్వం, సామాజిక బాధ్యతలు, సుపరిపాలన – బోధకులు ఎల్ టీ . డా.కె సుజాత .సాయంత్రం ట్రస్ట్ స్కీమ్ లు – ట్రస్ట్ నాయకత్వం, ఆడపిల్లల అంచనా ఉ బాల్య వివాహం, అంగన్వాడీ సేవలు, మహిళలపై దుర్వినియోగం, గ్రామ అభివృద్ధిలో ఎస్ హెచ్ జి పాత్ర, వికసిత్ భారత్ – గ్రామీణ వి బీ జి రామ్ జి – బోధకులు శ్రీమతి సి. సీతామహా లక్ష్మి ఫ్యాకల్టీతో, తోటి సర్పంచులతో గ్రూప్ ఫోటో తీయడం జరిగింది.

మూడో రోజు – ముగింపు రోజు (24.10.2026):

ఉదయం గ్రామ సభ, వార్డు సభ, మహిళా సభ, బాల సభ నిర్వహణ – బోధకులు శ్రీమతి కె. సుజాత, టు ఈ పి ఆర్ ఐ ఎన్ ఐ ఆర్ డి పి ఆర్ తర్వాత సూక్ష్మ, మధ్య, భారీ పరిశ్రమల అభివృద్ధి, మహిళా పారిశ్రామికవేత్తలు – బోధకులు శ్రీనివాస్ మాధవ్ మధ్యాహ్నం కృషి, ఉద్యానవన, పశుసంవర్ధన, మత్స్య శాఖల పథకాలు – బోధకులు శ్రీనివాస్ మాధవ్ .సాయంత్రం గ్రామ పంచాయతీ – ఉత్తమ పద్ధతులు – వీడియో ప్రదర్శన – శ్రీ సిహెచ్. సీతారాములు గారు.చివరిగా మూల్యాంకనం ఉ ముగింపు, సర్టిఫికెట్ల ప్రధానం – డా. ఎం.సి.ఆర్, హెచ్.ఆర్.డి బృందం.కార్యక్రమ సమన్వయకర్త: సి.సీతారాములు, కన్సల్టెంట్ – సి ఐ ఎస్ ఉ టీ ఎం యూ
16

కోతుల భయంతో పరుగులు కిందపడి బాలుడి మృతి

సందేశం టైమ్స్:

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం నడిగూడెం మండలం వల్లాపురంలో విషాదం చోటు చేసుకుంది.దసరా సెలవులకు అమ్మమ్మ ఇంటికి వచ్చి అనంతలోకాలకు చేరుకున్న చిన్నారి. కోతుల బెడద ఓ బాలుడి ప్రాణం తీసిన విషాద ఘటన చోటు చేసుకుంది. కోతులు వెంబడించడంతో భయపడి పరుగులు తీసిన బాలుడు అదుపుతప్పికిందపడటంతో మృతి చెందినట్లు తెలుస్తోంది.దసరా సెలవుల్లో సరదాగా గడిపేందుకు అమ్మమ్మ ఇంటికి వచ్చిన బాలుడు విగతజీవిగా మారడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం వల్లాపురం గ్రామానికి చెందిన మొక్క వీరబాబు దంపతులు హైదరాబాద్‌లో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు సంతానం. వారి కుమారుడు మొక్క నిశాంత్ గౌడ్ (12)దసరా సెలవుల సందర్భంగా గ్రామంలోని అమ్మమ్మ ఇంటికి వచ్చాడు. శుక్రవారం అమ్మమ్మ ఇంటి నుంచి అదే గ్రామంలో ఉన్న తమ సొంత ఇంటికి వెళ్తున్న క్రమంలో కోతులు అతడిని వెంబడించాయి. దీంతో భయాందోళనకు గురైన నిశాంత్ వాటి నుంచి తప్పించుకునేందుకు పరుగులు తీశాడు. ఈ క్రమంలో అదుపుతప్పి కిందపడటంతో అతడి కుడికాలి బొటనవేలుకు గాయమైంది.బాలుడు కిందపడటాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.అంబులెన్స్‌లో బాలుడిని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు సమాచారం. తీవ్ర భయాందోళనకు గురవడం వల్ల గుండె ఆగిపోయి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ, బాలుడి మృతికి కచ్చితమైన కారణం తెలియాల్సి ఉంది.కూలి పనుల కోసం హైదరాబాద్‌లో ఉంటున్న



తల్లిదండ్రులు తమ కుమారుడు దసరా సెలవులకు వచ్చి ఇలా మృత్యువాత పడటంతో కన్నీరుమున్నీరవుతున్నారు. ఆడుతూ పాడుతూ గడపాల్సిన వయసులో బాలుడు మృతి చెందడం గ్రామంలో విషాదాన్ని నింపింది. ఘటనకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు అందలేదని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు ఎస్సై తేజస్విని తెలిపారు.
25

అనుమతులు లేకుండా రైస్ మిల్ నిర్మాణం..

-అడ్లూర్ ఎల్లారెడ్డిలో గోదాం పనులను పరిశీలించిన ఎంపీడీవో
-రైస్ మిల్ నిర్మాణాన్ని రద్దు చేయాలని గ్రామస్తుల డిమాండ్

సందేశం టైమ్స్:

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న రైస్ మిల్‌కు సంబంధించిన గోదాం నిర్మాణ పనులను ఎంపీడీవో సంతోష్ కుమార్ శనివారం పరిశీలించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే అధికారులు నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలో బాయిల్డ్, రా రైస్ మిల్లుల ఏర్పాటుతో కాలుష్య సమస్యలు మరింత పెరిగి ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్రామంలో కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మళ్లీ రైస్ మిల్‌కు



అనుమతులు ఇస్తే పరిస్థితులు మరింత దారుణంగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. రైస్ మిల్ నిర్మాణ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ముందుకు వెళ్లవద్దని అధికారులను కోరారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే గ్రామాన్ని విడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.రైస్ మిల్ నిర్మాణాన్ని రద్దు చేయాలని కోరుతూ గ్రామసభలో సైతం తీర్మానం చేసినట్లు వారు తెలిపారు. ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల నర్సింలు, బోలిపల్లి మహేందర్ రెడ్డి, మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, పయ్యావుల చంద్రం, అస మహేష్, పోతారాజు నరేష్, కుమ్మరి శ్రవణ్, ఎలాగారి రాజయ్య, ఎలాగారి రాజేష్, వార్డు సభ్యులు ఎడ్ల నందు, రేఖ రంజిత్, కవిత సురేందర్, అబ్బాస్, అశోక్, శివ, మంగలి వేణు, మేర శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి వెంకట్, కారోబార్ బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.
7